# పోలింగ్..ప్రశాంతం

- సాయంత్రం 5 గంటల వరకు కుత్బుల్లాపూర్‌లో 52.8శాతం ఓటింగ్ నమోదు..
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు, ప్రముఖులు



కుత్బుల్లాపూర్‌లోని చింతల్ త్రివేణి స్కూల్ వద్ద బారులు తీరిన ఓటర్లు

దుండిగల్,నవంబర్30: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. నియోజకవర్గం పరిధిలో మొత్తం 6లక్షల99వేల36మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 3లక్షల66వేల660 మంది పురుషులు, 3లక్షల 32వేల 223మంది మహిళలు ఉండగా 153మంది ఇతరులు ఉన్నారు. కాగా సాయంత్రం పోలీంగ్ ముగిసే సమయానికి 52.8శాతంతో 3లక్షల 69వేల 140 మంది తమ ఓటుహక్కును వినయోగించుకున్నారు. అయితే నిర్ణీత సమయానికి ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులు తీరడంతో ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. నియోజకవర్గం పరిధిలో మొత్తం 590 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయగా మొదట్లో కొంచెం పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. క్రమంగా పుంజుకుంది. కొన్ని చోట్ల ఓట్లు వేసేందుకు ప్రజలు అమితాసక్తికనబరిచారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బౌరంపేట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలీంగ్‌బూతుల వద్ద సాయంత్రం 5 గంటల సమయంలోను ఓటర్ల పెద్దసంఖ్యలో బారులు తీరడం కనబడింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. కాగా ఇక్కడ మొత్తం 15మంది అభ్యర్థులు బరిలో ఉండగా ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మద్యనే పోటీ జరిగింది. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పోటీచేస్తుండగా కాంగ్రెస్ పార్టీ నుంచి కొలన్ హన్మంతరెడ్డి, బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ బరిలో ఉన్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు..**

సాధారణ ఎన్నికల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తనస్వగ్రామం శంభీపూర్‌లో ఓటుహక్కును వినియోగించుకోగా, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్‌లో, కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి నిజాంపేట్‌లో, షాపూర్‌నగర్‌లో కూన శ్రీశైలంగౌడ్ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

- జగద్గిరిగుట్ట, నవంబర్ 30: చిన్నపాటి ఇబ్బందులు మినహా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్యగనర్‌లోని జ్ఞానసరస్వతి హైస్కూల్‌లో సరైన వసతుల్లేక ఓటింగ్‌లో పాల్గొనేందుకు వచ్చిన స్థానికులు ఇబ్బందిపడ్డారు. ఉదయాన్నే భారీగా రావడంతో పోలింగ్ కేంద్రం చిన్నగా ఉండడంతో తగినంత స్థలం లేకపోయింది. పలువురు వెళ్లిపోయి మధ్యాహ్నం తిరిగివచ్చి ఓటు వేశారు.
- జగద్గిరిగుట్టలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎమ్మెలే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సందర్శించి పోలింగ్ సరళిని గమనించారు. రంగారెడ్డినగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్, గిరినగర్, జగద్గిరిగుట్ట హైస్కూల్ పోలింగ్ కేంద్రాల వద్దకు ఉదయమే ఓటర్లు ఎక్కువగా రావడంతో జనం ఎక్కువగా క్యూ లో నిలబడడం కనిపించింది. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గీయుల మధ్య వాగ్వాదం జరగ్గా స్థానికులు సర్దిచెప్పారు. జగద్గిరిగుట్ట ఉన్నతపాఠశాల పరిసరాలు ఓటింగ్‌లో పాల్గొందుకు వచ్చిన జనంతో నిండడంతో పోలీసులు వారిని పలుసార్లు అక్కడినుంచి దూరం పంపారు.



నాగారంలో ఎన్నికల సరళిని పరిశీలించిన అనంతరం బీఆర్ఎస్ నేతలతో మంత్రి చామకూర మల్లారెడ్డి



ముఖ్యమంత్రి దత్తత గ్రామం కేశవరంలో ఓటు హక్కును వినియోగించుకున్న గ్రామస్తులు



రంగారెడ్డినగర్ బ్రైట్ కాన్సెప్ట్ హైస్కూల్ వద్ద క్యూలో ఓటర్లు



రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్‌లో..



దమ్మాయిగూడలో ఓటు హక్కు వినియోగించున్న ఓటర్లు



కండ్లకోయలో ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ నేతలు



నాగారంలో వృద్ధుడిని వీల్‌చైర్‌లో ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న మున్సిపాలిటీ సిబ్బంది





నిజాంపేట్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న నూతన ఓటర్లు



జగద్గిరిగుట్టలో పోలింగ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



బౌరంపేట్ పోలింగ్ స్టేషన్‌వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



ఓటుహక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వివేకానంద్



ఓటుహక్కును వినియోగించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి



ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్



ఓటుహక్కును వినియోగించుకున్న దుండిగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరికృష్ణవేణి కృష్ణ దంపతులు



బౌరంపేట్‌లో ఓటుహక్కును వినియోగించుకున్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు